
నిజామాబాద్ | కామారెడ్డి
వార్త



# సర్దార్ ఎవరో..?

★ ఆశల్లో లీడర్లు ★ పదవుల కోసం వేచిచూపు ★ ఖాళీగా నామినేటెడ్ పోస్టులు
★ ఉద్యమకారులకు దక్కేనా ★ అధినేతతో అనుబంధం కలిసొచ్చేనా



**ఎన్నికల వేడి రాజుకుంది.. ఎత్తులు పైఎత్తుల్లో పార్టీలు నిమగ్నం అయ్యాయి... గెలుపు వ్యూహాలకు పదును పెడుతున్నాయి.. రాజకీయ ఎత్తుగడలు వేస్తున్నాయి... ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, వైఎస్సార్ టిపీ పాదయాత్రలతో... బీఎస్పీ వరుస సమావేశాలతో బిజీ అయ్యాయి...అధికార టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి మంత్రంతో ప్రజలకు చేరువయ్యే పనిలో పడింది... ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు స్థానికంగా ఉండాలని...ప్రజల మధ్య తిరగాలని.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించడంతో వీరంతా గల్లీ బాట పట్టారు... ఇదే సమయంలో నామినేటెడ్ పదవుల గోల మొదలైంది...టిఆర్ఎస్ పార్టీ బీఆర్ ఎస్ పార్టీగా మారిన వేళ...నామినేటెడ్ పదవులు వరిస్తాయనే ఆశలో ద్వితీయ శ్రేణి నాయకత్వం ఉంది..**

**నిజామాబాద్ ప్రతినిధి - ప్రభాతవార్త**

తాజాగా కరీంనగర్కు చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు సర్దార్ రవీందర్ సింగ్కు రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పదవి వరించడం వీరి లో ఆశలను మరింత పెంచింది... ముఖ్యంగా జిల్లాలోని ఉద్యమకారులు ఊరిస్తున్న పదవులపై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. టిఆర్ఎస్ పార్టీ పురుడు పోసుకున్న 2001నుంచి పార్టీనే నమ్ముకున్న నాయకులు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఉన్నారు. మధ్యలో కొందరు ఇతర పార్టీల్లోకి వెళ్లొచ్చిన, మళ్ళీ టిఆర్ఎస్ పంచనే చేరారు. వీరితోపాటు ఇతర పార్టీల్లోంచి టిఆర్ఎస్ లో చేరినవారు మరికొందరు. ప్రస్తుతం వీరంతా నామినేటెడ్ పదవులపై ఆశలు పెటుకున్నారు. వీరి ఆశలకు తగ్గట్టు కొన్ని నామినేటెడ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ, బోధన్ సిడిసి చైర్మన్లు, డైరెక్టర్లు, రాష్ట్ర సంస్థల డైరెక్టర్స్, మెంబెర్స్ పోస్టులు ఊరిస్తున్నాయి. ఉమ్మడి జిలాలో ఉద్యమకారుల కోటాలో ఇప్పటికే కొందరు పదవులు పొందారు. పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా పని చేసిన ఆశన్న గారి జీవన్ రెడ్డికి 2014, 2018లో ఏకంగా ఆర్మూర్ ఎమ్మెల్యే టికెట్టే దక్కింది. ప్రస్తుతం ఆయన ఎమ్మెల్యేగా సేవలందిస్తున్నారు. ఉద్యమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడిగా ఉద్యమాన్ని నడిపించిన బిగాల గణేష్ గుప్తాను సైతం 2014,2018 రెండుసార్లు ఎమ్మెల్యే టికెట్ వరించగా, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుంచి రెండుసార్లు గెలుపొందారు. వీరిద్దరు ప్రస్తుతం హ్యాట్రిక్ విజయాల కోసం ఉరకలేస్తున్నారు. ఉద్యమకారుల కూటాలు టిఆర్ఎస్ ఆవిర్భావం నుంచి తెలంగాణ కోసం కొట్లాడిన దాదన్న గారి విట్టల్ రావును జడ్పీ చైర్మన్ పదవి వరించింది. ఉద్యమకారిణి, కార్పోరేటర్ విశాలిని రెడ్డి భర్త, ఉద్యమకారుడు ప్రభాకర్ రెడ్డిని నూడా చైర్మన్ వరించగా, ఉద్యమకారిణి సూదం లక్ష్మికి మహిళ కమిషన్ మెంబర్ దక్కింది. పార్టీ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షుడిగా, పొలిట్ బ్యూరో సభ్యుడిగా పని చేసిన ఏ ఎస్ పోశెట్టిని ఇంకా ఏ పదవి వరించలేదు. మధ్యలో నవ తెలంగాణ పార్టీలోకి వెళ్లి రావడం ఆయనకు శాపంలా మారింది. పోశెట్టికి ఎమ్మెల్సీ, మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులు వస్తాయని అమధ్య ఊహాగానాలు వినిపించిన వాస్తవ రూపం దాల్చలేదు. నిజామాబాద్ నగరానికి చెందిన మరో కట్టిన తెలంగాణ ఉద్యమకారుడు తారీక్ అన్సారి. పార్టీ ఆవిర్భావం నుంచి నిక్కచ్చిగా పనిచేస్తున్నారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమంలో ముందుండి పాల్గొంటారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా సైతం సేవలందించారు. తారీక్ అన్సారి తండ్రితో కేసీఆర్ కు ఉద్యమ అనుబంధం ఉంది. పార్టీ అగ్ర నాయకులతో పేరు పెట్టి పిలుచుకునే సత తారీక్ అన్సారి సొంతం. మైనార్టీ నాయకుల్లో ముఖ్య నేత కావడం సైతం అన్సారికి కలిసి వచ్చే అంశం. నికార్సైన ఉద్యమకారుడిగా ప్రథమ వరసలో ఉన్న మరో పేరు సుజిత్ సింగ్ ఠాకూర్. పార్టీ జిల్లా స్టూడెంట్ యూనియన్ ప్రెసిడెంట్, జిల్లా యూత్ ప్రెసిడెంట్, పార్టీ అధికార ప్రతినిధిగా టిఆర్ఎస్ ఆవిర్భావం నుంచి వివిధ స్థాయిల్లో ఇప్పటి వరకు సేవలందిస్తున్నారు. తాజాగా జరిగిన పార్టీ జిల్లా అధ్యక్షుడి రేసులో సుజిత్ సింగ్ ఠాగూర్ పేరు బలంగా వినిపించింది. పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వద్దకు సైతం సుజీత్ పేరు వెళ్లి ందని, దాదాపు ఖరారయ్యే సమయంలో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పేరును అనూహ్యంగా ప్రకటించారని గుస గుసలు ఉన్నాయి. నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్, నుడా చైర్మన్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోస్టులు నియమిస్తారన్న సందర్భంలో సుజిత్ పేరే ప్రస్తుతం ప్రథమంగా వినిపిస్తుంది. తర్వాత స్థానంలో పార్టీ యూత్ ప్రెసిడెంట్, నిజా మాబాద్ సిటీ ప్రెసిడెంట్ గా పనిచేసిన సత్య ప్రకాష్ పేరు తెరపైకి వస్తుంది. నామినేటెడ్ నియామకాల్లో సత్య ప్రకాష్కు చోటు దక్కుతుందని ప్రచారం జరుగుతుంది. బోధన్ నియోజకవర్గం నుంచి ఉద్యమకారులు, న్యాయవాది శ్యామ్ రావు పటేల్, రజాక్ పేర్లు తరచూ ప్రచారంలో ఉంటున్నాయి. పార్టీ ఆవిర్భావం నుంచి తెలంగాణ కోసం కొట్లాడిన వారిలో, ముందు వరుసలో ఈ ఇద్దరు ఉండడం వీరికి కలిసి వచ్చే అంశం. బాల్కొండ నియోజకవర్గం నుంచి కొత్తోల్ల లక్ష్మారెడ్డి పేరు, ఉద్యమకారుల జాబితా నుంచి తరచూ ప్రచారంలో ఉంటుంది. టిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడిగా ఉద్యమ స్వరం వినిపించిన చింత మహేష్ ను సైతం ఇప్పటికి ఏ పదవి వివరించలేదు. ఎన్నో కేసులు ఎదుర్కొని, లాఠీ దెబ్బలు తిని స్వరాష్ట్ర సాధన కోసం కొట్లాడిన మహేష్ కు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కుతుందని అప్పట్లో బలంగానే వినిపించింది. పార్టీ సమీకరణాలు ఆ పదవి ఆయనకు దక్కకుండా పోయింది. కొందరు టిఆర్ఎస్ నుంచి ఇతర పార్టీలోకి వెళ్లడంతో వారు నామినేటెడ్ పదవుల అవకాశాలను కోల్పోయారు. మరికొందరు ఇతర పార్టీలోంచి టిఆర్ఎస్లోకి వచ్చి పదవుల కోసం ఆశతో ఎదురు చూస్తున్నారు. అలాగే వివిధ బ్యానర్లపై తెలంగాణ కోసం కొట్లాడిన స్టూ డెంట్ జేఏసీ నాయకులు ప్రస్తుతం టిఆర్ఎస్ పార్టీలో పనిచేస్తున్నారు. వీరు సైతం నామినేటెడ్ పదవుల రేసులో, ముందు వరసలో ఉన్నారు. సార్వత్రిక ఎన్నికలకు మరో ఏడాది సమయమే ఉండడంతో, తమను పదవులు వరిస్తాయనే ఆశ

## పలుగుట్టలో స్వర్ణామృతం పంపిణీ



**నందిపేట ప్రభాతవార్త:**
నందిపేట మండలం లోని పలుగుట్ట శ్రీ కేదారీశ్వర ఆశ్రమంలో ఆశ్రమ వ్యవ స్థాపకులు మంగి రాములు మహరాజ్ ఆధ్వర్యంలో 15 సంవత్సరాల లోపు పిల్ల లకు గర్భిణీలకు స్వర్ణామృతం పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకూలు మంగి రాములు మహరాజ్ మాట్లాడుతూ..ప్రతి పుష్యమి నక్షత్రం రోజున 15 సంవత్సరాల లోపు చిన్న పిల్లలు మరియు గర్భిణీ లకు స్వర్ణామృతం పంపిణీ చేయడం జరుగుతుంది అని పిల్లలలో మేధా శక్తిని పెంపొందించ డానికి మరియు ఆరోగ్య వంతులుగా ఉండడానికి స్వర్ణామృతం తోడ్పడుతుందని ఈ యొక్క అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**బిచ్కుంద ప్రభాతవార్త డిసెంబర్ 12**
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని కందర్ పల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని జుక్కల్ శాసనసభ్యులు హనుమాన్ సిందే సోమవారము ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఎంపీపీ అశోక్ పటేల్, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లికార్జున,మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు రాజు శ్రీహరి ,మాజీ జెడ్పిటిసి సందీప్పా,యిరాం గ్రామ సర్పంచ్ గంగా రాం ఎంపీటీసీ జైశీల యాదవ్ సురేష్ గొండ బొగడ మీద సాయిలు పాల్గొన్నారు.

## తుల్జా భవాని అమ్మవారిని దర్శించుకున్న మాజీ జెడ్పిటిసి

**బాన్సువాడ డిసెంబర్ 12 ప్రభాతవార్త**
తుల్జా భవాని అమ్మవారిని సోమవారం బీర్కూర్ మాజీ జెడ్పిటిసి సతీష్ దర్శించుకున్నారు. నేటికి 8వ రోజు బీర్కుర్ మండల భైరపూర్ నుండి పండరి పూర్ వరకు మాజీ %్థూజ% శ్రీ ద్రోణవల్లి సతీష్ అధ్వర్యంలో బయలు దేరిన పాదయాత్ర ఈరోజు తుల్జపూర్ భవాని వద్దకు చేరుకుని తుల్జభవాని అమ్మవారిని దర్శించుకుని మొక్కు తీర్చుకున్నారు.

## ఇటుక బట్టి కూలీలకు దుప్పట్ల పంపిణీ



**డొంకేశ్వర్ ప్రభాతవార్త:**
డొంకేశ్వర్ మండలంలోని దత్తాపూర్ గ్రామములో ఇటుక కూలీలకి మెకానిక్ ముత్యం సోమవారం దుప్పటిలా పంపిణీ చేసాడు..దత్తాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న టువంటి ఆంజనేయ మందిర నిర్మాణం కొనసాగుతున్న నేపథ్యంలో గుడికి అవసరమైన ఇటుక ను నందిపేట మండలం లోని వన్నెల్ గ్రామం నుండి తెప్పించడం జరుగుతుంది. ఈ సందర్భంలో ఇటుక వేయడానికి వచ్చిన కూలీలతో స్థానికులు మాట్లాడుతూ ఉండగా చలి కాలం కావడంతో చలికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నాం అని ఇటుక కూలీలు తెలపడం తో అక్కడే ఉన్న మెకానిక్ ముత్యం వెంటనే స్పందించి కొత్త దుప్పటిలను తెప్పించి ఇటుక బట్టి కూలీలకి పంపిణీ చేయడం జరిగింది. తమ బాధ ను అర్థం చేసుకుని దుప్పటిలు అందించిన మెకానిక్ ముత్యం కు కూలీలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ లిఫ్ట్ చెర్మెన్ తటికళ్ల శ్రీనివాస్,కొట్టే గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం



**బిక్కనూరు, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని దక్షిణ కాశీగా పిలవబడే సిద్ధ రామేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు గాను తక్కల రాజమణి-నర్సారెడ్డి దంపతుల కుమారుడు సుదీప్ రెడ్డి జన్మదినం సందర్భంగా దేవస్థానంలో ప్రత్యేక అర్చనలు నిర్వహించి అనంతరం ఆలయ అభివృద్ధి పనులకు తనవంతుగా కార్యక్రమం చేసుకొని దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులు గాను పదివేల 11 రూపాయలు విరాళాన్ని సోమవారం ఆలయ కమిటీ చైర్మన్ అందే మహేందర్ రెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తన వంతుగా ఆర్థిక సహాయం చేసిన నర్సారెడ్డి కుటుంబ సభ్యులను చైర్మన్ మహేందర్ రెడ్డి శాలువా కప్పి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు పొగడపల్లి సిద్ధారెడ్డి, నక్కల రాజయ్య, దేవస్థానం ప్రధాన అర్చకుడు రామగిరి శర్మ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


## మురికి కాలువ నిర్మాణ విషయంలో సిబ్బందిపై ప్రజల ఆగ్రహం



**భిక్కనూరు, ప్రభాతవార్త:**
పట్టణంలో స్థానిక ప్రధాన రహదారి ఇరువైపులా మురికి కాల్వల నిర్మాణానికి సోమవారం గ్రామపంచాయతీ కార్యదర్శి సదాశివ్ ఆధ్వర్యంలో అధికారులు కొలతలు వేసేందుకు రాగా, మురికి కాలువలు నిర్మాణం వల్ల తమ ఇండ్లు కోల్పోవాల్సి వస్తుందని గ్రామస్తులు పంచాయతీ సిబ్బందితో వాగ్వివాదానికి దిగారు. ప్రధాన రోడ్డు మధ్య నుండి 55 ఫీట్ల వరకు కొలతలు వేశారు. దీంతో గ్రామస్తులు 50 ఫీట్ల వరకే కొలతలు వేయాలని పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడంతో పంచాయతీ సిబ్బంది చేసేదేమీ లేక కొలతలను ఆపి తిరిగి వెళ్లిపోయారు.


## వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**-ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సోదరుడి నివాసంలో శబరిమలవైభవం**
**-అయ్యప్పస్వామి పూజోత్సవంలో భక్తుల పరవశం**
**-పెద్ద ఎత్తున తరలివచ్చిన అయ్యప్ప భక్తులు, నేతలు, కార్యకర్తలు**




**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**
ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామ శివారులో గల పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే, బీఆర్ ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి సోదరుడు రాజేశ్వర్ రెడ్డి నివాసంలో ఆదివారం రాత్రి శ్రీఅయ్యప్ప స్వామి మహాపడి పూజ వైభవోపేతంగా జరిగింది. పెద్ద ఎత్తున తరలి వచ్చిన అయ్యప్ప స్వామి భక్తుల శరణు ఘోషతో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సోదరుడి నివాసం శబరిమల వైభవం సంతరించుకుంది. అయ్యప్ప స్వామి పూజోత్సవంలో భక్తులు పరవశించారు. అయ్యప్ప స్వామి మహాపడి పూజోత్సవంలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే జీవన్ రెడ్డి స్వామి వారికి పడి పూజను నిర్వహించారు. నియోజకవర్గ నలుమూల నుండి వందలాది గా తరలి వచ్చిన స్వాములు స్వామియే శరణం అయ్యప్ప శరణం అయ్యప్ప అంటూ ఆలపించిన కీర్తనలతో రాజేశ్వర్ రెడ్డి నివాస పరిసరాలు భక్తి పారవశ్యం లో మునిగి పోయాయి. జీవన్ రెడ్డి స్వయంగా కుటుంబ సభ్యులతో కలిసి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి పంచామృతాభిషేకం, పుష్పాభిషేకం, చక్రస్నానం, జలాభిషేకంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూలతో పుష్పాభిషేకం నిర్వహించి హారతి ఇచ్చారు. అనంతరం జీవన్ రెడ్డి దంపతులు స్వాములకు అల్పాహార ప్రసాదాలను వడ్డించారు. మహా పడి సన్నిధానాలు, గురుస్వాములు, రుత్విజుల వేద మంత్రోచ్చరణలు, శరణుఘోషతో అత్యంత వైభవంగా మహాపడిపూజ సాగింది. ఈ కార్యక్రమం లో ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలు, బీ.ఆర్.ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా జీవన్ రెడ్డి భక్తులతో మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఎక్కడో ఉండరని, మాలాధారణ చేసిన ప్రతి వ్యక్తిలోనూ ఉంటారని అన్నారు. అయ్యప్ప దీక్ష చాలా గొప్పదని, కులమత, ప్రాంత, వర్ణ, వర్గాలకు అతీతంగా ప్రతిఒక్కరూ మాలధరిస్తారని, అయ్యప్ప వారిలోనే కొలువై ఉంటారని ఆయన తెలిపారు ప్రతీ ఒక్కరు వారి వారి ఆచారాలకు తగిన విధంగా దైవ చింతన ను కలిగి ఉండాలని, అలా చేయడం వల్ల మనసు అదుపు లో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మనసు లో అదుపు లో ఉంటే చెడు వైపు మన దృష్టి వెల్లదన్నారు. రాష్ట్ర ప్రజలు ప్రతీ ఒక్కరు అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అయ్యప్ప స్వామి ని వేడుకుంటున్నాని జీవన్ రెడ్డి వెల్లడించారు.

## విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో



**బోధన్, డిసెంబర్12 ప్రభాతవార్త :**
బోధన్ పట్టణం రైల్వే గేట్ దగ్గర విద్యార్థి సంఘాలు రాస్తారోకో చేపట్టాయి. బోధన్ పట్టణంలోని ఉషోదయ కళాశాల విద్యార్థి, ఖండ్గావ్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ 83 రోజుల క్రితం అదృశ్యమై, నేడు బోధన్ పట్టణ శివారులోని పసుపు వాగు వద్ద శవమై తేలడంతో, ఆగ్రహించిన విద్యార్థి సంఘాలు వడ్ల సతీష్ చారి ఆధ్వర్యంలో రైల్వే గేట్ దగ్గర, మృతుని ఫ్లెక్సీలను చేత పట్టి రాస్తారోకో నిర్వహించారు. నిందితులను అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం



**బాల్కొండ, ప్రభాతవార్త**
బాల్కొండ మండలంలోని 8 గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సోమవారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన చెక్కులను తెరాస మండల పార్టీ అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి బాధితుల కుటుంబాలకు అందజేశారు. ఈసందర్భంగా ఎంపీపీ లావణ్య-లింగా గౌడ్, మండల నాయకులతో కలిసి వారు మాట్లాడారు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహా యనిధి ద్వారా పేద,సామాన్య,ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని అన్నారు. అనారోగ్యంతో హాసుపత్రిలో చేరిన పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మెరుగైన వైద్యం అందుతోందని,మంత్రి ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో 22 కుటుంబాలకు లబ్దిచేకూరేలా ముఖ్యమంత్రి ఆర్థిక సహాయనిధి చెక్కులను అందజేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిరుపేదల కోసం మెరుగైన వైద్యం అందించేందుకు వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ ద్వారా ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలను ఆదుకుంటున్నారని అన్నారు. లబ్దిపొందిన కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి ప్రశాంత్ రెడ్డికి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీకాంత్ యాదవ్,నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు తౌటు గంగాధర్,రైతు బంధు మండల కో ఆర్డినేటర్ నాగులపల్లి రాజేశ్వర్,గ్రామ శాఖ అధ్యక్షులు సాగర్ యాదవ్, కోటగిరి శ్రీకాంత్ చారి, న్యావానంది సాయన్న,ఎంబరి నర్సయ్య, సర్పంచిలు చాట్లపల్లి వనజ-గోవర్ధన్ గౌడ్,పెంటు లింబాద్రి,గడ్చందా కల్పన-అనిల్,కర్రె కల్యాణి-గంగయ్య,ఎంపీటీసీ సభ్యులు అనుగుల రాంరాజ్ గౌడ్,సనుగుల శ్యామ్ సుందర్,ఉప సర్పంచ్లు షేక్ వాహబ్, జక్క లింబారెడ్డి,ఎంబరి మహిపాల్,జాపు మహేష్,సొసైటీ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ గౌడ్,సల్ల పెద్ద నర్సయ్య,వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ మాజారోద్దీన్,వార్డు సభ్యులు గాండ్ల రాజేష్,మాజీ ఎంపిటీసీ సబ్యులు మహమ్మద్ ఇఫ్తాకరోద్దీన్,తెరాస మండల నాయకులు ద్యావతి రాజు(మురళీ),ధర్మాయి రాజేందర్,గద్దం రవి,జంగం రాజేశ్వర్,తోపారం గంగాధర్,పిట్ల దయాకర్,పులింటి సుదర్శన్,జున్ను కిషోర్ గౌడ్,తొగటి మురళీ,%్ఞూ% ప్రసాద్,మగ్గిడి రాయదాసు,అల్వాల మధు,మహమ్మద్ జావీద్, సులేమన్,తెడ్డు చక్రి,వివిధ గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వృద్ధురాలి ఆత్మహత్య



**బిక్కనూర్, ప్రభాతవార్త:**
మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో సోమవారం వడ్ల బాలమణి (76) అనే వృద్ధురాలు ఇంట్లో దూలానికి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఆనంద్ గౌడ్ తెలిపారు. గత కొంతకాలంగా ఆమె తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డట్లు, ఈ మేరకు కేసు నమోదు చేసుకొని పంచనామా నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై ఆనంద్ గౌడ్ తెలిపారు.

## నూతన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**మద్నూర్, ప్రభాతవార్త**
కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో సోమవారం జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే నూతనంగా నిర్మించబడిన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రంథాలయం నేటి విద్యార్థులకు ప్రతి ఒకరికి ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. అనంతరం జిల్లా గ్రంథాలయ చైర్మన్ హన్మంత్ షిండేని శాలువా కప్పి సన్మానం చేసారు. అనంతరం పిల్లలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పుస్తకాల పంపిణి చేసారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్, సర్పంచ్ సురేష్,సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్, ఎంపీటీసీ సంగీత కుశల్ మరియు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంగమేశ్వర్ నాయకులు పాల్గొన్నారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

## అంబేద్కర్ యువజన సంఘం బ్రాహ్మణపల్లి నూతన కార్యవర్గం ఎన్నిక



**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

ఆర్మూర్ సోమవారం జరిగిన కార్యక్రమంలో బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం పరితపించిన మహనీయుడు రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మాదరి స్వామి అన్నారు. అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఉపాధ్యక్షుడిగా సుమన్ ప్రధాన కార్యదర్శిగా పోతే గంగాధర్ నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది .అనంతరం అంబేద్కర్ వర్ధంతి సామాజిక సమరసతా దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మాదరి స్వామి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ బాల్యం నుండి అనేక కష్టాలను ఎదుర్కొని మట్టిలో మాణిక్యంలా మహోన్నత శిఖరాన్ని అధిరోహించిన అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శమని కొనియాడారు. అంబేద్కర్ ఆ స్థాయికి ఎదగడానికి విద్యనే అసలైన ఆయుధం అని తెలిపారు. దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది. అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. చిన్ననాటి నుంచి తాను ఎదుర్కొన్న అంటరానితనాన్ని ఎవరు ఎదుర్కొకూడదని అనగారిన వర్గాలకు అండగా నిలబడ్డాడు. ఆయన చేపట్టిన కార్యక్రమాలు ఇప్పటికీ చారిత్రాత్మకమైనవి. డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థికవేతగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా భారతీయులకు పరిచయం చెప్పనక్కర లేని పేరు. అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంత కాలం పదిలంగా ఉంటుంది .అంటరానితనంపై ఆయన పూరించిన సమర శంఖం నేటికీ ఆగ్రహజ్వాలలు ఉంది. దళితులు, మహిళలు ,కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడాయన. బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం మరియు సామాజిక వర్గం కోసం ముందుండి చైతన్య పరుస్తానని అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తానని అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మాదరి స్వామి తెలిపారు.

# సీనియర్ మెన్ హ్యాండ్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక



**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

సోమవారం ఆర్మూర్ లోని విజయ్ హై స్కూల్ నందు నిజామాబాద్ హ్యాండ్ బాల్ జిల్లా సీనియర్ మెన్ జట్టు సెలక్షన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సెలక్షన్స్ కు ఉమ్మడి నిజామాబాద్ జిల్లానుండి దాదాపు 60 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. అందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను నిజామాబాద్ జిల్లా జట్టుకు ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 17, 18%ఁ% 19 తేదీలలో సిద్దిపేట జిల్లా తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో గల వినాయక ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ లో జరగబోయే 51వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ మేన్ హ్యాండ్ బాల్ టోర్నమెంట్ పాల్గొంటారని నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం చైర్మన్ గంగా మోహన్ చక్రు, కన్వీనర్ పింజ సురేందర్ లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ సురేష్ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు రమణ,మాధురి,స్రవంతి,రాజేందర్,ప్రవీణ్,శ్రీకాంత్, రామ్ సింగ్, ధర్మేందర్, రాజేశ్వర్, అంజాద్లు పాల్గొన్నారు.

**ఎంపికైన క్రీడాకారుల వివరాలు**

1) ఎం. సాయి కుమార్ 2) టి.రాహుల్ 3) ఏ.విష్ణు
4) ఎం.సెంథిల్ 5)జి.నవీన్ 6)బి. మహేష్
7) జి. భాను ప్రసాద్ 8)బి. సాయికుమార్
9) బి. మురళి10) కె. ఎస్. చంద్రవేష్ 11)బి. సీతారాం
12) సి.హెచ్. దిలీప్ 13)ఎం. రమేష్ 14)డి.నితిన్ 15)యు. శ్రీనివాస్ 16) ఎన్.శ్రీశాంత్.

స్టాండ్ బాయ్స్
1) కె.ఇశాంత్ 2)ఎం. కార్తీక్ 3)ఎం.మనీష్
4) ఆర్.నరేందర్ లు ఎంపిక కావడం జరిగింది.

# దివ్యాంగుడిని చెప్పుతో కొట్టిన సర్పంచ్‌పై కేసు నమోదు చేయాలి



**సిరికొండ, ప్రభాతవార్త**

వికలాంగుడిని చెప్పుతో కొట్టిన సరితారెడ్డి పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ గంగాధర్ డిమాండ్ చేశారు.కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మల్లెల సుమన్ అధ్యక్షతన సోమవారం సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొండ గంగాధర్ మాట్లాడుతూ.... నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండల కేంద్రంలో బజగుంట గ్రామానికి చెందిన అగ్రకుల సర్పంచ్ ఈదుసూరి సరిత రెడ్డి బజారులో, జనం అందరూ చూస్తుండగా దళితుడిపై దాడి చేసి, విచక్షణ రహితంగా చెప్పుతో కొట్టింది. అగ్రకుల అహంకారంతో తప్ప వేరే కాదని 22 మంది దళితులకు దళిత బందు 10 లక్షలు రావడంతో ఒక్కొక్కరు లంచం ఇవ్వాలని కోరగా, ఇవ్వనందున ఈ ఘటన జరిగిందని, సమావేశంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు వేసి నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఈ సమావేశంలో సిరికొండ మండల అధ్యక్షులుగా నూతనంగా దేవుడు గుల్ల శంకరును అధికారికంగా నియమించినట్లు ప్రకటించారు. ఈ సమావే శంలో మల్యాల సుమన్, భూమయ్య, వినోద్, సాగర్, మహేష్ పాల్గొన్నారు.

# బృహత్ పల్లె ప్రకృతి వనం ప్రారంభించిన ఎమ్మెల్యే





**మద్నూర్, ప్రభాతవార్త, డిసెంబర్ 12**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో గుట్ట పక్కకు ఉన్నటువంటి బృహత్ పల్లె ప్రకృతి వనం ను జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ప్రారంభించడం జరిగింది. గ్రామ ప్రజల సౌకర్యం కొరకు రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలను పార్కులుగా తీర్చిదిద్దటం జరుగుతుంది. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా ప్రారంభించిన బృహత్ పల్లె ప్రకృతి యొక్క ఆహ్లాదకరమైన వాతావరణం రక రకాల మొక్కలను చూసి ప్రకృతిని ఆస్వాదించడం జరిగింది. బృహత్ పల్లె ప్రకృతి వనం లో మొక్కలకు ఎమ్మెల్యే షిండే మొక్కలకు ఉత్సాహంగా నీరు పోయడం జరిగింది . అనంతరం సమావేశంలో కార్యకర్తలకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. బృహత్ పల్లె ప్రకృతి వనం లో 31,000 వేల మొక్కలను పెట్టడం జరిగిందని స్థానిక సర్పంచ్ దరస్వార్ సురేష్, ఎమ్మెల్యే దృష్టికి తీస్కొవెళ్లడం జరిగింది. ప్రకృతి వనాల ద్వారా మానవ జీవనానికి రాబోయే తరాలకు మొక్కల ద్వారా స్వచ్ఛమైన గాలి, ప్రకృతి, ఆహ్లాదకరమైన వాతావరణం, వన భోజనాలు గ్రామస్తులు కలిసి కట్టుగా చేసుకోవడానికి ఇలాంటి ప్రాంతాలు ప్రసిద్ధిగాంచడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కలను మన ఇంటి చుట్టూ, వ్యవసాయ స్థలలలో, ప్రకృతిని పెంచుకోవడానికి మొక్కలు పెట్టి వాటిని సంరక్షించాలని, మన ఇంట్లో ఉన్నటువంటి చిన్న పిల్లలకు మొక్కల పెంచడం వలన కలుగే లాభాలు వాటి వలన ప్రయోజనాలు తెలియజేసి అధిక మొక్కలు పెంచుకునే విధంగా అవగహన కల్పిం చాలని కోరారు. పల్లె ప్రకృతి వనాల ద్వారా చిన్న పిల్లలు , విద్యార్థులు, వయస్కులు ఉదయం, సాయంత్రం ఉద్యాహన వనం కు వచ్చి ప్రశాంతమైన వాతావరణన్నీ ఆస్వాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దరస్వార్ సురేష్, ఉప సర్పంచ్ విట్ఠల్, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు , ఎంపిటిసి సంగీత కుషాల్, సాయిలు, శివాజీ, మాజీ సొసైటీ చైర్మన్ పండిత్ రావు, కంచిన్ వార్ హన్మండ్లు పాలొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**మాక్లూర్ ప్రభాతవార్త**



మాక్లూర్ మండలం కల్లేడి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన చెక్కులను బాధితులకు వైస్ ఎంపీపీ సిక్కి సుజాత సోమవారం నాడు చెక్కులను అందజేశారు. బాధితులు మేడిపల్లి సుధాకర్ 20,000రు"మాచర్ల గంగుబాయి 5500రు"ఆలకుంట లక్ష్మి 16,000రు" బండారి పూజిత 11000రు"వంజరి శ్యామ్ 18000రు, బంధం స్వాతి గణేష్ 60000రు"అరుణ భామన్కర్ శ్రీనివాస్ 30, 000రు" బాధితులు ఆర్థిక ఇబ్బందులచే ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆర్మూర్ ఎమ్మెల్యే నిజామాబాద్ జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు జీవన్ రెడ్డి ద్వారా అప్లై చేసుకున్నారు ఆయన సహకారంతో లభించిన మొత్తం 1,60,500 రు"చెక్కులను వాయిస్ ఎంపీపీ సుక్కి సుజాత చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి మరియు ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మనీష్,గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు చిన్నా రమేష్,దుగ్గం పోశెట్టి, కుమ్మరి రాజు,ఇస్సపల్లి రాజు,లింబాయి మోహన్,కుమ్మరి సుధాకర్ గుర్రపు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి భవన తుదిదశ పనులకు నిధులు మంజూరు

**-రూ.2.80 లక్షలతో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్**
**-ఈ నెల 26న పద్మశాలి భవనానికి ప్రారంభోత్సవం**
**-మొత్తం 6 మల్టీపర్పస్ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం**
**-3నెలల్లోగా అన్ని కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పూర్తి**
**"నమస్తే నవనాధపురం"కార్యక్రమంలో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**
**-పద్మశాలి భవన నిర్మాణం పనుల పరిశీలన**





**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

ఆర్మూర్ మునిసిపాలిటీ పరిధిలోని పెర్కిట్‌లో నిర్మిస్తున్న "పద్మశాలి" మల్టీపర్పస్ కమ్యూనిటీ హాలు తుదిదశ పనులకు మరో 25లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, బీఆర్ ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి ప్రకటించారు. "నమస్తే నవనాధపురం"కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సోమవారం పెర్కిట్ లోని పద్మశాలి భవన నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ భవన నిర్మాణం జరుగుతున్న ఎకరం స్థలమంతా గంటసేపు కలియతిరిగి నిర్మాణ కమిటీ సభ్యులకు గార్డెనింగ్, మొక్కల పెంపకం, ల్యాన్ ల ఏర్పాటు తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ పెర్కిట్ లో పద్మశాలి సంఘం మల్టీపర్పస్ కమ్యూనిటీ హాలు కోసం పది కోట్ల రూపాయల విలువైన ఒక ఎకరం భూమిని ఇచ్చి ఒక కోటి రూపాయలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ భవనం నిర్మాణం పనులు తుదిదశకు చేరాయన్నారు. ఫిల్లింగ్, ఫ్లోరింగ్, గార్డెనింగ్, ల్యాన్ల ఏర్పాటు, మరుగు దొడ్ల నిర్మాణం వంటి తుదిదశ పనులకు మరో 25లక్షల రూపాయలను ఇస్తున్నట్లు చెప్పి అప్పటికప్పుడే అందుకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. అలాగే ఈ కమ్యూనిటీ హాలు కోసం ప్రత్యేకంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడానికి అదనంగా రూ2.80 లక్షలను ఇస్తున్నట్లు జీవన్ రెడ్డి తెలిపారు. ఈ కమ్యూనిటీ హాలు చుట్టూ గార్డెనింగ్, చెట్ల పెంపకం, చుట్టూ ల్యాన్ల ఏర్పాటుకు 5నుంచి 6లక్షల రూపాయలు ఖర్చు చేస్తామని, కమ్యూనిటీ హాలు చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తామని, భవనం ముందు 40అడుగుల బీటీ రోడ్డు వేస్తున్నామని, అవసరాలకు తగినట్లు మరుగుదొడ్ల నిర్మాణం జరుగుతుందని చెప్పారు. మొత్తం పనులను త్వరితగతిన పూర్తి చేసి ఈ నెల26వ తేదీన పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాలుకు ప్రారంభోత్సవం చేస్తామని, అదే రోజు తొలి కల్యాణం జరిగేలా ముహూర్తం పెట్టామని జీవన్ రెడ్డి వెల్లడించారు. ఈ భవనం వల్ల నియోజకవర్గంలో ఉన్న మొత్తం 35వేల మంది పద్మశాలి సామాజిక వర్గం వారికి ప్రయోజనం కలుగుతుందని ఆయన తెలిపారు. కాగా ఆర్మూర్ నియోజక వర్గ పరిధిలో మున్నూరుకాపు, పద్మశాలి, బంజారా,దేవాంగ తదితర సంఘాల కోసం మొత్తం ఆరు మల్టీపర్పస్ కమ్యూనిటీ హాళ్లను నిర్మిస్తున్నామన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా వివిధ సామాజిక వర్గాల కోసం చేపట్టిన మొత్తం 133 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పనులను వచ్చే మూడు నెలల లోగా పూర్తి చేసి ప్రారంభోత్సవం చేసే విధంగా చర్యలు తీసుకున్నామని జీవన్ రెడ్డి తెలిపారు. తనతో పాటు నవనాధపురం కార్యక్రమంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులకు, ప్రజాప్రతినిధులకు, వివిధ సామాజిక వర్గాల సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మునిసిపల్ చైర్మన్ పండిట్ వినిత పవన్, వైస్ చైర్మన్ మున్నా, మునిసిపల్ కమిషనర్ జగదీశ్, ఏఈ లు నితీష్, రఘు స్థానిక కౌన్సిలర్ శాల ప్రసాద్, పద్మశాలి సంఘం భవనం నిర్మాణ కమిటీ సభ్యులు రాంపూర్ గంగాధర్, అంబాల శ్రీను, ఆర్. నరసయ్య, విఙ్ణేష్, బిజూ దత్తాత్రి, యజ్ఞేష్, సదాశివ, రాజశేఖర్, అశోక్, సుదర్శన్, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి



**బాన్సువాడ డిసెంబర్ 12 ప్రభాతవార్త**

ప్రజలకు మెరుగైన పాలన సౌలభ్యం కొరకు బాన్సువాడను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని సోమవారం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కొత్తకొండ భాస్కర్ అన్నారు. పట్టణంలోని రోడ్డు భవనాలు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజలకు స్వచ్ఛమైన పాలన ప్రజల సౌకర్యం జిల్లాలను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడం జరిగిందని దీంతో పది జిల్లాలు ఉన్న తెలంగాణ 33 జిల్లాలుగా ఏర్పడడం జరిగిందన్నారు. బాన్సువాడ నియోజకవర్గానికి చుట్టుపక్కల 50 కిలోమీటర్ల పరిధిలో 22 మండలాలు ఉన్నాయని, బాన్సువాడకు 22 మండలాలతో జిల్లా ఏర్పాటు అయితే జుక్కల్, బాన్సువాడ, నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో సౌలభ్యకరంగా ఉండటమే కాకుండా వ్యాపార పరంగా బాన్సువాడ ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో ఇప్పటికే 9 మండలాలు ఉండగా, జుక్కల్ నియోజకవర్గంలో ఏడు, నారాయణఖేడ్ నియోజకవర్గంలో కంగ్టీ,కల్లేర్, సిర్గాపూర్, తడ్కల్ మండలాలను కలుపుకొని బాన్సువాడను జిల్లా ఏర్పాటు అయితే విద్యాపరంగా, వాణిజ్యపరంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. జిల్లాల ఏర్పాటు ప్రక్రియ కమిటీలో స్టీరింగ్ కమిటీ సభ్యుడైన సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడను జిల్లా ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేయాలని ఆయన అన్నారు. జిల్లా ఏర్పాటుకు అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు, మేధావులు, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఏకమై బాన్సువాడ జిల్లా ఏర్పాటుకు ఉద్యమిచ్చి అందరి సహకారంతో బాన్సువాడ ను జిల్లా కేంద్రంగా ఏర్పాటు ప్రక్రియ ప్రకటన వచ్చేంతవరకు ఒక్క తాటిపై ఉండి నిలబడి ఉద్యమిద్దమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిపల్లి లక్ష్మీనారాయణ బిజెపి పట్టణ అధ్యక్షుడు గుడుగుట్ల శ్రీనివాస్, బిజెపి నాయకులు చిదుర సాయిలు, కోణాల గంగారెడ్డి, శ్రీకాంత్ నసురుల్లాబాద్ బిజెపి మండల అధ్యక్షుడు హన్మండ్లు యాదవ్, రాజాసింగ్, పోల్కం గోపాల్, విశాల్ సిద్ది బాలరాజ్ రాము శ్రీకాంత్ రామకృష్ణ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిచ్కుంద మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి




**బిచ్కుంద డిసెంబర్ 12, ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా బిచ్కుందలో అన్ని పార్టీల నాయకులు మెమొరణం ఇవ్వడం జరిగినది బిచ్కుంద మండల ప్రజల డిమాండ్స్ ఏమిటనగా బిచ్కుంద మండలాన్ని వెంటనే రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలి మాకు ఇప్పుడున్న కామారెడ్డి జిల్లా 110 కిలోమీటర్లు దూరం ఉన్నది కావున మా ప్రజలకు మా మండల ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉంది కావున మాకు దగ్గరలో ఉన్న బాన్సువాడను జిల్లాగా ప్రకటించి బిచ్కుంద మండలాన్ని డివిజన్ గా ప్రకటించాలని చెప్తూ డిమాండ్ చేస్తూ ఈరోజు అఖిలపక్ష నేతల ఆల్ పార్టీస్ అన్ని పార్టీ నేతలతో కలిసి బిచ్కుంద మండల రెవెన్యూ తాసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ర్యాలీగా వెళుతూ ఈ కార్యక్రమంలో బిచ్కుంద మండల ఎంపీపీ అశోక్ పటేల్, జెడ్పిటిసి భారతి రాజు మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లికార్జున్ పటేల్ సీతారాంపల్లి సర్పంచ్ గంగారెడ్డి బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు వెంకటరావు దేశాయ్ మండల సెక్రెటరీ రామచందర్ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బసవరాజ్ పటేల్ బిచ్కుంద ఉప సర్పంచ్ నాగరాజు సొసైటీ చైర్మన్ బాలు సొసైటీ డైరెక్టర్ సంజు శివరాజ్ పటేల్ కప్షన్ మెంబర్ జావిద్ భాయ్ శంకర్ నాయక్ చేతన్ స్వామి అఖిలపక్ష పార్టీ అధ్యక్షులు బిజెపి పార్టీ యూవమోర్చా మండలం అధ్యక్షులు శెట్టిపల్లి విష్ణు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దర్పల్ గంగాధర్, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, మరియు మార్కెట్ కమిటీ చైర్మన్, రామ్ మందిర్ చైర్మన్, సొసైటీ చైర్మన్, కార్యకర్తలు బిచ్కుంద మండల గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**మద్నూర్, ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, ప్రాథమిక, ఉర్దూ మీడియం పాఠశాల లో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ఈరోజు అదనపు గదులు నిర్మాణ పను లకు జుక్కల్ శాశన సభ్యులు హన్మంత్ షిండే శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇక్కడే అని గుర్తు చేసుకున్నారు. కోటి 70లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. బాలుర పాఠశాల ల్యాండ్ స్కెప్ కోసం మరో 5 లక్షలు మంజూరు చేస్తున్నట్లు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ ధరస్వర్ సురేష్, సొసైటి చైర్మన్ శ్రీనివాస్ పటేల్, మాజీ సొసైటి చైర్మన్ పండితరావు పటేల్, పార్టీ మండల అధ్యక్షుడు సంగమేశ్వర్, ఎంపీటీసీ సంగీత కుశల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థి మిస్సింగ్ మిస్టరీ మృతదేహంగా లభ్యం





**బోధన్, డిసెంబర్12 ప్రభాతవార్త :** బోధన్ మండలం ఖండ్గావ్ గ్రామానికి చెందిన డిగ్రీ విద్యార్థి శ్రీకాంత్ పటేల్ (20) అనే యువకుడు గత 80 రోజుల క్రితం అదృశ్యం కావడం జరిగింది. సోమవారం బోధన్ పట్టణ శివారు పసుపు వాగు వద్ద కుళ్ళిన మృతదేహం లభ్యం కావడంతో మృతుని కుటుంబ సభ్యులు ఆగ్రహించి, బోధన్ నుండి రుద్రూర్ వెళ్లే రోడ్డుపై బైఠాయించి, రాస్తారోకో చేపట్టి ధర్నా నిర్వహించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ధర్నా విరమించాలని సూచించారు. కానీ కుటుంబ సభ్యులు విరమించేది లేదని, ఇన్ని రోజులుగా పోలీసు ఠాణా చుట్టూ తిరిగిన పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముమ్మాటికీ ఇది హత్యేనని, నిందితులను అరెస్టు చేసేంత వరకు విరమించేది లేదని, అనుమానితులతో విందు చేసుకున్న పోలీస్ అధికారి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాజేశ్వర్ సంఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మృతి పట్ల మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పకడ్బందీగా విచారణ చేపట్టి, కుటుంబ సభ్యుల అనుమానాల మేరకు హత్య జరిగినట్లు తేలితే నిందితులకు శిక్ష పడుతుందని ఆర్డీవో రాజేశ్వర్ అన్నారు. రాస్తారోకో చేపడుతున్న కుటుంబీకులకు సర్ది చెప్పారు. జిల్లా కేంద్రం నుండి డీసీపీ అరవింద్ బాబు ఘటన స్థలానికి చేరుకుని మాట్లాడుతూ టాస్క్ ఫోర్స్ అధికారులతో ఉన్నత స్థాయిలో సమగ్ర విచారణ చేపడతామని తెలిపారు. కుటుంబ సభ్యులు పోలీస్ అధికారులపై చేసిన ఆరోపణలను సైతం పరిగణలోకి తీసుకొని విచారణ జరుపుతామని, విచారణలో ఆరోపణలు నిజమైనట్లయితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. అధికారులు ఇచ్చిన హామీ మేరకు సాయంత్రం పోస్టు మార్టం నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు అంగీకరించడంతో సంఘటన స్థలంలోనే పోస్టు మార్టం చేపట్టారు.